విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక

అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 28 జూలై 2025



# ఎస్ఆర్ఐటి కళాశాలలో మూడవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- "ఎస్ఆర్ఐటి కళాశాల నుంచి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన అడుగులు"
- ముఖ్య అతిథులుగా హాజరైన జేఎన్టీయూ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి, జేఎన్టీయూ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి.

బుక్కరాయ-సముద్రం, జూలై 27 (అనంత ప్రభ)

బుక్కరాయసముద్రం మండల పరిధిలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి జేఎన్టీయూ మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్, రాష్ట్ర మాజీ ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు కె. హేమచంద్రారెడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. వి. వేణుగోపాల్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి హాజరయ్యారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మంది విద్యార్థులకు ప్రొఫెషనల్ సర్టిఫికెట్లు అందజేశారు. "ఉన్నత లక్ష్యాలవైపు విద్యార్థులను నడిపిస్తున్న ఎస్ఆర్ఐటి": ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ..

2008లో స్థాపితమైన ఎస్ఆర్ఐటి కళాశాల నాణ్యమైన విద్యను లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం అభివృద్ధి చెందుతోంది. కళాశాల అటానమస్ హోదా సాధించడం కళాశాల విజయానికి మరో పెద్ద మెట్టు. విద్య నాణ్యతా ప్రమాణాలతో అందిస్తూ.. అనంతపురం జిల్లాలో ప్రథమ ఇంజినీరింగ్ కళాశాలగా ఎస్ఆర్ఐటి నిలిచిందన్నారు.

ఈ గ్రాడ్యుయేషన్ వేడుకలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాలలో విద్యను పూర్తి చేసి, క్యాంపస్ రిక్రూట్మెంట్ల ద్వారా ఉద్యోగాలు పొందిన విద్యార్థుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. కళాశాల యాజమాన్యం, నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా పని చేయడం అభినందనీయమన్నారు. మంచి నాణ్యతాపరమైన విద్యనందిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. ఇలానే మంచి నాణ్యమైన విద్యను ఆంధ్రప్రదేశ్‌లో అందిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. "విద్యను అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం అనేది భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం." : కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి

ఎస్ఆర్ఐటి కళాశాలకు అటానమస్ హోదా వచ్చిన తర్వాత ఇది మూడవ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని బయటకు వెళ్తున్నదన్నారు. ఈసారి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మందిలో 430 మంది విద్యార్థులు ప్రముఖ ఎంఎన్సీ కంపెనీలలో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టీసీఎస్ కంపెనీలోనే 165 మందికి రూ. 4 లక్షల నుండి రూ. 9 లక్షల వరకు వార్షిక ప్యాకేజ్‌తో ఉద్యోగాలు లభించాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను అందించిన కళాశాల అధ్యాపకులను అభినందిస్తున్నానని చెప్పారు.

జేఎన్టీయూలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన తన భార్య జొన్నలగడ్డ పద్మావతి, తాను 8 సంవత్సరాలు లెక్చరర్‌గా పనిచేశానని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో 2008లో ఎస్ఆర్ఐటి కళాశాలను ప్రారంభించామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి తాను చదివిన కాలేజీ ప్రొఫెసర్ల మద్దతు, అలాగే ఎస్ఆర్ఐటి కళాశాల అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా పనిచేసిన ఫలితంగా ఈ రోజు కళాశాల ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు.

కళాశాల ప్రారంభం నుండి ఇప్పటివరకు 7,500 మంది విద్యార్థులు తమ విద్యను పూర్తిచేసుకొని బయటకు వెళ్లారని, అందులో 6,000 మందికి మంచి ఉద్యోగాలు లభించాయని, మరో 1,000 మంది ఉన్నత విద్య కోసం వెళ్లారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపడం తమ అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పేదవారి జీవితాలు మారాలంటే విద్యే ఒకటే మార్గమని పేర్కొంటూ, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం గర్వకారణమన్నారు. ఈ విధంగా నాణ్యమైన విద్యను అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి తోడుగా నిలుస్తున్న అధ్యాపకులు మరియు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జేఎన్టీయూ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. పిల్లలకు మంచి విద్యను అందిస్తూ విద్యారంగంలోనూ, ఉద్యోగాల కల్పనలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న ఎస్ఆర్ఐటి కళాశాల యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. బాలకృష్ణ, వైస్ చైర్మన్ డా. రంజిత్ రెడ్డి, మరియు కళాశాల ఆధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు




# రేపటి నుంచి జగద్గురు కరి బసవ స్వామి శ్రావణ మాస పురాణ ప్రవచనాలు



ఉరవకొండ, జూలై 27 (అనంతప్రభ)

జగద్గురు కరివసర స్వామి గవి మట సంస్థానంలో ఈనెల 29వ తేదీ నుంచి జగద్గురు శ్రీ కరిబసవ స్వామి శ్రావణ మాస పురాణ ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు దేవదాయ ధర్మదాయ శాఖ మట సహాయక కమిషనర్ రాణి తెలిపింది..జగద్గురు ఎనిమిదవ పీఠాధిపతి చన్న బసవ రాజేంద్ర స్వామి ఆదేశానుసారం తాము శ్రావణ మాస పురాణ ప్రవచన కార్యక్రమం చేపట్టినట్లు ఏసీ రాణి తెలిపారు.-ఆదివారం స్థానిక గవి సిద్దేశ్వర దేవస్థానంలో స్వామివారికి పూజలు నిర్వహించి ఏసి ఆహ్వాన పత్రికలు విడుదల చేశారు.

- ఈ సందర్భంగా ఏసీ రాణి మాట్లాడుతూ 770 మఠాలకు మూలమఠం కరిబస స్వామి గవి మఠం అని పేర్కొన్నారు. ఎంతో మహిమాన్వితుడు జగద్గురు కరిబసవ స్వామిఅన్నారు. మైసూరు మహారాజులకు మొదలు ఉరవకొండ ప్రాంతంలో ఎన్నో మహిమలు భక్తులకుజగద్గురు చూపించారని తెలిపారు. జగద్గురు జీవిత చరిత్ర పురాణ ప్రవచనాలు వల్లించడానికి కర్నూలు జిల్లాలోని విరుపాపురం గ్రామంలో ఉన్న శ్రీ శంకరాచార్య మఠానికి చెందిన ప్రవచనకర్త హనుమంతప్ప ప్రవచిస్తారని ఏసీ రాణి తెలిపారు.

- ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి 5:30 గంటల వరకు స్వామివారికి సుప్రభాత సేవలు భక్తులు నిర్వహిస్తారు. జగద్గురువుకు రుద్రాభిషేకం శతనామావళి వల్లించి మహా మంగళహారతి బిల్వార్చనలు భక్తులు నిర్వహిస్తా-రు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన వితరణ నిర్వహిస్తారని ఏసి రాణి తెలిపారు.ఆధ్యాత్మిక వాదులు జగద్గురు

- క రిబసవ స్వామి శ్రావణమాస పురాణ ప్రవచన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు ప్రీతిపాత్రులు కావాలంటూ ఏసీ రాణి భక్తులకు కోరారు.

# శ్రీశ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రావణమాసం ప్రత్యేక పూజలు

- పంపనూరులో శ్రావణమాసం ప్రత్యేక పూజలు
- పల్లకి సేవలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి
- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం
- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈవో ప్రత్యేక పర్యవేక్షణ



ఆత్మకూరు, జులై 27 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలిశారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు ఆదివారం రోజున స్వామివారికి పాలాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకరణ, ఆకుపూజ, అర్చన, మహా నైవేద్యం మంగళ హారతి నిర్వహించారు. అదేవిధంగా ఆలయం నందు శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామికి కార్యనిర్వహణ అధికారి వారి సిబ్బంది( అర్చకుల )తో స్వామివారికి విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం ఆలయం నందు మంగళ వాయిద్యాలతో భక్తిశ్రద్ధల నడుమ అర్చకులు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. స్వామివారి పూజా కార్యక్రమాల యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ ప్రదక్షిణలతో ఓం నమశ్శివాయ అంటూ... సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నామస్మరణతో మారు మ్రోగుతూ .. ఆలయం ప్రాంగణమంతా భక్తులతో కిటికీటలాడింది. శ్రావణ మాసాన్ని పు-రస్కరించుకొని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పలక సేవలో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా స్వామివారి దర్శించుకుని భక్తులు మ్రొక్కులు తీర్చుకున్నారు. పిదప తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి దర్శన నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి భక్తులకు ఆలయం నందు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్, తాగునీరు లాంటి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఆలయం నందు 28-7-2025 నుండి 30-7-2025 వరకు సోమ, మంగళ, బుధవారాలలో మూడు రోజులు పాటు జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా స్వామివారికి సోమవారం 28-7-2025 రోజున నాగల చవితి పర్వదిన సందర్భంగా ఉదయం 9:30 గంటలకు సర్ప సూక్తి పారాయణంతో పాలాభిషేకం , పంచామృతాభిషేకం నిర్వహించబడును. సర్ప సూక్త పాలాభిషేకం నందు పాల్గొను భక్తులు ఉదయం 9 గంటల లోపు ఆలయం చేరుకుని 100 రూపాయల టికెట్ ధరతో కూడిన రసీదును పొందవలెను. మంగళవారం 29-7-2025 రోజున శ్రావణ మాస శుద్ధ పంచమి ఉత్తర నక్షత్రం నాగ పంచమి పర్వదిన సందర్భంగా ఉదయం 10 గంటలకు నాగ పంచమి సర్ప సూక్త పవమాన సూక్తి క్షీరాభిషేకం, విశేషాలు నిర్వహించబడును. బుధవారం ఉదయం 10 గంటలకు షష్ఠి మహోత్సవం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం పెద్ద ఎత్తున నిర్వహిస్తారు

# ఘనంగా గుంతకల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

గుంతకల్లు, జూలై 27 (అనంత ప్రభ)

గుంతకల్లు ఈ రోజు గుంతకల్లులో నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపిక అయిన శ్రీమతి సుగాలి లక్ష్మీదేవి మరియు వైస్ చైర్మన్ శ్రీ రాణా ప్రతాప్ ని మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కి ఎంపీ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ వెంకట శివుడు యాదవ్, యువ నాయకులు, ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ , గుమ్మనూరు సోదరులు శ్రీ గుమ్మనూరు నారాయణస్వామి , గుమ్మనూరు శ్రీ శ్రీనివాసులు , డాక్టర్ సెల్ శ్రీమతి డాక్టర్ హిమబిందు ,టిడిపి పార్టీ నాయకులు, శ్రీ ప్రతాప్ , శ్రీ ఎం కె చౌదరి గారు, శ్రీ ఎస్ఎం భాష గారు, హాస్పిటల్ కమిటీ మెంబర్ శ్రీ నరసింహులు , యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ మొదలైన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మార్కెట్ యార్డ్ చైర్మన్ గారి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా గుంతకల్లు పట్టణం అజంతా సర్కిల్ నుండి చైర్మన్ వైస్ చైర్మన్ గారు భారీ గజ మాలతో ఆహ్వానం పలకడం జరిగింది అక్కడి నుండి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ వెళ్లి మార్కెట్ యార్డ్ నందు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# మంద కృష్ణ మాదిగ పోరాటాల వల్లనే ఎస్సీ వర్గీకరణ అమలు

## ఎం ఈ ఎఫ్.రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు

ఉరవకొండ, జూలై 27 (అనంత ప్రభ)

ఎమ్మార్పీఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేసిన పోరాటాల వల్లనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతున్నదని మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ పేర్కొన్నారు. ఆదివారం ఉరవకొండలోని ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గస్థాయి మాదిగ ఉద్యోగుల సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షుడు సింగాడి దుర్గ ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎం ఈ ఎఫ్.రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు గారు, విశిష్ట అతిథిగా జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా చేసిన పోరాటాల ఫలితంగానే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కల సాకారామయిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ హామీని ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని అన్నారు. మాదిగ ఉద్యోగుల సమాఖ్యను బలోపేతం చేసేందుకు ఎంఈఎఫ్ లో సభ్యత్వం పొంది, భాగస్వాములు కావాలని అన్నారు. ప్రతి మాదిగ ఉద్యోగి తమ బిడ్డలతోపాటు మరో మాదిగ బిడ్డను దత్తతు తీసుకొని చదివించాలని అన్నారు.




ఈ కార్యక్రమంలో ..జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్ నాథ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్పగారి గంగాధర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.హనుమంతరావు ,జిల్లా గౌరవ సలహాదారులు సాకే భాస్కర్, జిల్లా గౌరవ సలహాదారులు మీనుగా భాస్కర్ బాబు, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి వై. అశోక్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.మల్లికార్జున జిల్లా జాయింట్ సెక్రటరీ కిష్టప్ప,అనంతపురం నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ,స్థానిక నేతలు శ్రీనివాసులు,పరశురామ్, నాగేంద్ర, కిషోర్, భాస్కర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఉభయసభల మైనార్టీ సంక్షేమ కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురము, జూలై 27 (అనంత ప్రభ)

ఉభయ సభల సంయుక్త కమిటీల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటికి చోటు దక్కింది. తాజాగా రాష్ట్ర శా-సనసభ, శాసన మండలికి, ఉభయసభలకు సంయుక్త కమిటీలను నియమించారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజ్ సంయుక్త కమిటీ లను, మండలి చైర్మన్ శాసన మండలి కమిటీలను నియమించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన వ్యవహారాలను ఈ కమిటీలు పర్యవేక్షించనున్నాయి. ఇందులో మైనార్టీ సంక్షేమ కమిటీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు చోటు దక్కింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకుల, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం పని చేసే అవకాశం వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన శా-సనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ నియోజకవర్గంలో మైనార్టీలు అత్యధిక సంఖ్యలో ఉన్నారని వీరికి సాయం చేసేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వీరి కోసం శక్తివంచన లేకుండా వారి కోసం పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు



# ది బెస్ట్ పొలిటిషన్ కు ఎంపికై శిక్షణ పొందిన సర్పంచ్ హనుమంత్ రెడ్డి

కూడేరు, జూలై 27 (అనంతప్రభ)

కూడేరు మండలం పి. నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ న్యూ ఢిల్లీ వారు నిర్వహించే ది బెస్ట్ పొలిటిషన్ గా శుక్రవారం రోజున ఎంపికయ్యారు. ఢిల్లీ,కొలకత్తా,బెంగుళూరు లలో ఉన్న ఏదైనా ఒక ఒక బూట్ క్యాంపు ను ఎన్ను కొనమనగా సర్పంచ్ హనుమంత్ రెడ్డి ఇందులో బెంగుళూర్ బూట్ క్యాంపు ను ఎన్నుకున్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు బెంగళూరులో శిక్షణ అందుతూ ఆదివారం రోజున ది బెస్ట్ పొలిటిషన్ గా శిక్షణ తరగతులను పూర్తి చేసుకున్నారు.



# వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా మండల కన్వీనర్ గా లక్ష్మన్న యాదవ్



కూడేరు, జూలై 27 (అనంత ప్రభ)
రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో యువనేత ప్రణయ్ రెడ్డి సూచన మేరకు వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా మండల కన్వీనర్ గా శివరాంపేట లక్ష్మన్న యాదవ్ నియమించడంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరియు మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డికి, యువనేత ప్రణయ రెడ్డికి లక్ష్మణ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇంటి గౌని వారి వివాహా వేడుకకు హాజరైన తెదేపా నాయకులు



కూడేరు, జూలై 27 (అనంతప్రభ)
కూడేరు మండల పరిధిలోని ముద్దులాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈడిగ ఇంటి గౌని వెంకటరమణ, నాగేంద్రమ్మ వీరి కుమార్తె శిరీష వివాహము స్థానిక మండల కేంద్రంలోని భగవతి కళ్యాణ మండపం యందు అంగరంగ వైభవముగా జరిగింది. ఈ వివాహ వేడుకకు జిల్లా, మరియు మండల తెదేపా నాయకులు, మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, చోలసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త వడ్డే రాజు,అరవకూరు పుట్టా నరేష్, కూడేరు కేజీబీవీ పాఠశాల చైర్మన్ పరంధామ తదితరులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# టన్ను అల్యూమినియం పట్టివేత.



ఉరవకొండ జూలై 27 (అనంత ప్రభ)
ఉరవకొండ ఆర్టీసీ బస్టాండులో అనుమతులు లేకుండా తరలిస్తున్న ఒక టన్ను అల్యూమినియం సేల్ టాక్స్ అధికారులు ఆదివారంస్వాధీనం చేసుకున్నారు. కళ్యాణదుర్గం నుంచి హైదరాబాద్ ఆర్టీసీ బస్సులో తరలిస్తుండగా వారికి వచ్చిన సమాచారం మేరకు బస్సులో సోదాలు చేయడంతో దొరికాయి. అల్యూమినియం ఎక్కడి నుంచి తీసుకొచ్చారు ఎక్కడ కొనుగోలు చేశారు అని విషయంపై విచారణ చేస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ




ఉరవకొండ, జూలై 27 (అనంత ప్రభ)
రైతులు ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులకు ప్రభుత్వం తీపి కబురు తెలిపింది. ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ అమౌంట్ జమ చేయనున్నట్లు పేర్కొంది. ఆగస్టు రెండవ తేదీన అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తామని అదే రోజున కిసాన్ విడుదల కానున్న నేపథ్యంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండు కలిపి రూ.7 వేలు రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.

# కొత్త చెరువులో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు గంగా నాయుడు

పుట్టపర్తి, జూలై 27 (అనంత ప్రభ)
కొత్త చెరువులో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు గంగా నాయుడు గారు ఆధ్వర్యంలో పత్రికల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాతీయ కౌన్సిలర్ మేంబర్ అంకల్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారు శ్రీ సత్య సాయి జిల్లాలో 31/07/2025 తేదిన పర్యటిస్తున్నార కనుక మండలంలోని మరియు పట్టపర్తి నియోజకవర్గంలో బిజెపి కార్యకర్తలు మరియు సత్యసాయి జిల్లాలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పత్రికా మూలకంగా తెలియజేశారు. అంతేకాకుండా కొత్తచెరువు కూడలి నందు రోడ్లు విస్తరణ పనులను పర్యవేక్షించి ఆర్ అండ్ బి అధికారులు త్వరతగతిన పూర్తిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు రెవెన్యూ మరియు ఆర్ అండ్ బి అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం కో కన్వీనర్ శేషాద్రి నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకట రాముడు, చెన్నప్ప గారు సుదర్శన్ నాయుడు, జిల్లా లీగల్ సెల్ దివ్య తేజ గారు, బుక్కపట్నం మండల అధ్యక్షుడు రఫీ గారు, లక్ష్మణ్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు

# ముదిగుబ్బలో నీటి సరఫరా తిరిగి ప్రారంభం



ముదిగుబ్బ, జూలై 27 (అనంత ప్రభ)
సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండల కేంద్రంలో గత 15 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న సత్యసాయి వాటర్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బాధ్యతతో స్పందించారు. ఈ కార్మికులు గత 9 నెలలుగా జీతాలు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, ప్రాజెక్టులో పనులు నిలిపివేస్తూ నిరసన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ విషయాన్ని మంత్రి కి సమాచారం అందిన వెంటనే, వారు చురుకుగా స్పందించి అనంతపురం జిల్లా కలెక్టర్ తో టెలిఫోన్ ద్వారా మాట్లాడారు. కార్మికుల సమస్యను అర్థవంతంగా వివరిస్తూ, తక్షణమే జీతాల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి, రెండు రోజుల్లోగా బకాయి జీతాలు చెల్లించేందుకు అవసరమైన ఏర్పాట్లు ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో ముదిగుబ్బ మండల కేంద్రంలో గత రెండు వారాలుగా నిలిచిపోయిన నీటి సరఫరా శనివారం నుండి పునఃప్రారంభమైంది. దీని వల్ల మండల ప్రజలు ఉపశమనం పొందారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



కూడేరు, జూలై 27 (అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం సమీపమున టిటిడి కళ్యాణ మండపం నందు, పి నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ నాయకుడు దుర్గం జయప్ప. దుర్గం లక్ష్మీదేవి ద్వితీయ పుత్రిక పెండ్లి కుమార్తె కీర్తన, అలాగే నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బర రాజేశ్వరి, సుబ్బర వెంకటరాముడు వీరి ఏకైక పుత్రుడైన పెండ్లి కుమారుడు సాయి తేజ వీరి వివాహము అంగరంగ వైభవముగా వివాహం ఘనంగా జరిగినది, ఈ వివాహ వేడుకకు ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే , సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ నారాయణరెడ్డి,వైయస్సార్ పార్టీ జిల్లా నాయకులు వీరన్న, వైస్ ఎంపీపీ దేవాంజనేయులు, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జల్లిపల్లి దేవేంద్ర,మండల యూత్ కన్వీనర్ ఇప్పేరు కేశన్న, నాగిరెడ్డిపల్లి సుబ్బయ్య, ఇప్పేరు సర్పంచ్ ఓబులేసు, ఎంపీటీసీ రమేష్, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసాపురం సర్పంచ్ కు అరుదైన గౌరవం గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాసాపురం పేరు వ్యాప్తి.



ఉరవకొండ టౌన్, జూలై 27 (అనంతప్రభ)
ఉరవకొండ మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామానికి చెందిన కే సీతారాములకు అరుదైన గౌరవం లభించింది. ఆగస్టు 15వ తేదీన ఢిల్లీలోని ఎర్రకోట లో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరీ కావాలంటూ సర్పంచ్ సీతారాములుకు ఆహ్వాన కబురు వచ్చింది. దీంతో సర్పంచ్ సీతారాములు, వ్యాసాపురం గ్రామ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. తమ గ్రామం పేరు గల్లి నుంచి ఢిల్లీ దాకా ప్రాకిందని గ్రామస్తుల్లో సంబరాలు వ్యక్తం అవుతున్నాయి.

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అతని సోదరులు పయ్యావుల శ్రీనివాసులు కు సర్పంచ్ సీతారాములు ముఖ్య శిష్యులు. దీర్ఘకాలంగా టీడీపీలో వారి నాయకత్వంలో నడిచారు.

కాగా గ్రామాభివృద్ధికి ఆర్థిక మంత్రితో ఉన్న చలువ చొరవ కారణంగా నిధులు మంజూరు చేయించుకోవడంలో సీతారాములు చతురుడు. సర్పంచ్ సీతారాములు అంటే గ్రామ ప్రజలకు ప్రాణం. ప్రజలంటే సీతారాములకు అంతే ప్రాణం. వ్యాసాపురం గ్రామానికి అరుదైన గౌరవం, కీర్తి లభించడానికి కారకులైన ప్రజలకు, పయ్యావుల సోదరులకు తాను ఆజన్మాంతం రుణపడి ఉంటానని సీతారాములు తెలిపారు

# కళ్యాణదుర్గంలో మాదిగ ఉద్యోగుల సమైక్య సదస్సు...




కళ్యాణదుర్గం, జూలై 27 (అనంత ప్రభ)
మాదిగ ఉద్యోగులు అందరూ తమ హక్కులు తమ దళిత ల అభివృద్ధి కోసం మన ఉద్యోగ సంఘాలు కృషి చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బండారు శంకర్ ఓబుగానుపల్లి గంగాధర్ తదితరులు పేర్కొన్నారు ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చిక్కప ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఎం ఇ ఎఫ్ నాయకులు మాట్లాడుతూ మాదిగల అభివృద్ధి కోసం మన వంతుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ బలోపేతానికై మన ప్రియతమ నాయకుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఆయన ఆశయ సాధనలో భాగంగా మనమందరం కలిసి సమిష్టిగా కృషిచేసి దళితుల అభ్యున్నతకోసం పాటుపడదామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు బండారు శంకర్ ఓబుగానుపల్లి గంగాధర్ ఇతర నాయకులతోపాటు స్థానిక ఎం ఈ ఎఫ్ నాయకులు టీచర్ రవిఎర్రి స్వామి ఎంఈఓ లు హెచ్ ఎన్ తిప్పేస్వామి ఓబుళపతి కళ్యాణదుర్గం నాయకులు ఆర్టీసీ సంబంధించిన ఉద్యోగులు మరిస్వామి హోంగార్డ్ సంబంధించి దొడగట్ట మారెప్ప విలేఖరి జయరాములు స్థానిక ఉద్యోగ సంఘాల నాయకులు హనుమంతప్ప వార్డెన్ నాగరాజు ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ అత్యాచారా నిరోధక చట్టాన్ని పటిష్ట పరచాలి అంటూ ఈనెల 30వ తేదీన అనంతపురం డాక్టర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మహాధర్నా



ఉరవకొండ, జూలై 27 (అనంత ప్రభ)
ఉరవకొండ ఈరోజు ఉరవకొండ పట్టణం నందు 27.07.2025న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాంప్లెట్స్ ను రిలీజ్ చేయడం జరిగింది ఇందులో ముఖ్యంగా నాయకులు దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్ మరియు, ఎస్సీ ఎస్టీ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాకెట్ల అనుమన్న మాట్లాడుతూ దళిత గిరిజనులపై తరచూ దాడులు జరుగుతూనే ఉన్నాయి అయినా ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా దాడులు తగ్గడం లేదు, కానీ ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం వచ్చి నా కూడా పాలకులు, పోలీస్ యంత్రాంగము ఆ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజలకు అన్యాయం చేస్తున్నారు అని దీనిపై యావత్తు దళిత గిరిజన ప్రజా సంఘాలు కలిసి ఈనెల ముప్పై వ తేదీన అనంతపురం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ఎదుట మహా ధర్నా చేస్తూ నాయకులందరూ ఏకాభిప్రాయానికి వచ్చి ఈ చట్టంపై పటిష్టపరిచేందుకు మన జిల్లా ఎస్పీ గారికి మెమోరాండం ఇవ్వడం జరుగుతుంది కావున ఈ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున దళితులు, గిరిజనులు ప్రజాసంఘాల నాయకులు విద్యార్థి, సంఘాలు ఉద్యోగ సంఘాలు మేధావులు ప్రతి ఒక్కరు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో డిజిహెచ్ఎస్ఎస్ నాయకులు లత్తవరం చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కోనాపురం ఎర్రిస్వామి, గౌరమ్మ, చిన్న ముస్తూరు రామకృష్ణ, పి. సి.ప్యాపిలి వెంకటేశులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీ నాయకులు



అనంతపురం, జూలై 27 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా శెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు తలారి భాస్కర్ ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు నందు జరిగిన ఆయన కుమారుడు పవన్ వెడ్స్ కావ్యల వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, కళ్యాణదుర్గం టీడీపీ నాయకులు...

# బి.ఎస్.పి.ఆధ్వర్యంలో బహుజనుల సమ్మేళనం



అనంత పురం, జూలై 27 (అనంత ప్రభ)
అనంతపురం లోని రైల్వే ఫంక్షన్ హాల్ నందు జరిగినటువంటి సమావేశం లో బంసెఫ్ (బి ఎస్ 4) మీటింగ్ కు భారత రాజ్యాంగబహుజనులకు కేటాంచిన హక్కుల గురించి సందర్భంగా అనంతపురం క్లస్టర్ సమావేశం నందు బి.ఎస్.పి గువ్వల ఓబులేసు ,నరేంద్ర పాల్గొనడం జరిగింది ముఖ్య అతిథిరిటైర్డ్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ.రంగస్వామి గారు ముఖ్య అతిథి గా భారత రాజ్యాంగం యొక్క పునాదులు అందులోని ముఖ్య అంశాలు చాలా క్షుణ్ణంగా వివరించి అలాగే బహుజనలో రాజ్యాధికారం ఎలా సాధించుకోవాలో చాలా చక్కగా వివరించడం జరిగింది.

# రహదారి నిర్మాణం కొరకు సర్వే



ఉరవకొండ, జూలై 27 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల... మేరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ నిర్మాణ బృందం వారు.... బోధపాటి గోవిందప్ప, కొర్రపాటి మల్లికార్జున, కళ్యాల గురు ప్రసాద్, ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(కొండ) మీదకు రహదారి నిర్మాణం కొరకు ఆదివారంసర్వే చేపట్టారు. ఆదివారం ఉదయం రహదారి నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు మెంబర్లు, టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వెన్నహోబిలం భూములు రికార్డులు జిల్లా ఏసి పరిశీలన - ఆరోపణల్లో నిజాలు లేవు




ఉరవకొండ, జూలై 27 (అనంత ప్రభ)
సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆలయ భూములు అన్యాక్రాంతం, కౌలు రైతులు గుత్తలు సరిగా చెల్లించలేదంటూ భక్తుల నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. భూములకు సరిగా రికార్డులు లేవంటూ వచ్చిన ఆరోపణలపై దేవస్థాన జిల్లా అధికారులు స్పందించారు.

అనంతపురం జిల్లా శ్ జిల్లా దేవదాయ శాఖ అధికారి సి. యన్. తిరుమల రెడ్డి , ఉరవకొండ డివిజన్ ఇన్స్పెక్టర్ కే. రాణి దేవస్థానానికి వచ్చి భూముల రికార్డులు పరిశీలించారు. అలాగే ఆమిద్యాల, మోపిడి, చిన్నముస్టూర్, పెద్దముస్టూరు, కోనాపురం గ్రామాలలోని కౌలు రైతులను స్వయంగా కలిసి వివరాలు సేకరించారు. దేవస్థానం పై వచ్చిన ఆరోపణల్లో నిజాలు లేవంటూ విచారణ అధికారులు కొట్టి పారేశారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి.. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేసిన పోలీసులు



పుట్టపర్తి, జూలై 27 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు...
జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు ఈరోజు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.
సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.
చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , అటువంటి వాటికి స్వస్తి పలికి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని పోలీసు అధికారులు హెచ్చరించారు.

AP 4PG 28 07 2025 MONDAY qxp_Layout 1 28-07-2025 05:33 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

## అనంత ప్రభ సినిమా

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ-ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ-ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ-ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com